## క్లుప్తంగా

### భానుప్రసాద్ రావుకు సన్మానం

పెద్దపల్లిరూరల్: శాసనమండలి చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాదరావును మంగళవారం పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ బొంకూరి భాగ్య లక్ష్మి ఘనంగా సత్కరించారు. తన వార్డు పరిధిలో సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు బొంకూరి సురేందర్ సన్నీ, మందల సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, నర్సయ్య, జాహెద్‌హుస్సేన్, సల్మాన్, ప్రవీణ్, దేవేందర్ రెడ్డి, సరోత్తంరెడ్డి, అజ్జు, అన్వర్, తదితరులున్నారు.

### కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

ముత్తారం: కిసాన్‌సెల్ మండల శాఖ అధ్యక్షుడిగా గాదం శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి శ్రీధర్‌బాబు నియమించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియామక పత్రాన్ని కిసాన్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి శ్రీనివాస్‌కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు శ్రీనివాస్‌ను అభినందించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, నాయకులు అలగం సంపత్, కోల విజయ్, అశోక్, రాజు, దాసరి చంద్రమౌళి, తోడేటి శశికుమార్, బోయిని రాజనర్సయ్య, చేరాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిక

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనవేన వేణుతో పాటు గ్రామానికి చెందిన గడ్డం నగేశ్, అనవేన మల్లేశ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వైనాల రాజు, ఇరుగురాల శేఖర్, బూస తిరుపతి, మాతంగి సదానందం, బొజ్జ సతీశ్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### బహుమతుల ప్రదానం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ చైతన్యపురి కాలనీలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాలనీలో యువకుల, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మంగళవారం ఆరుముళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్, కల్లెపల్లి రవి, అంతడుపుల రవి, బచ్చల రాజు పాల్గొన్నారు.

### నోట్ పుస్తకాల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కూనారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత గీట్ల ముకుంద రెడ్డి జ్ఞాపకార్థం తనయుడు రాజేందర్ రెడ్డి దంపతులు మంగళవారం నోట్ పుస్తకాలను వితరణ చేయగా సర్పంచ్ డొంకెన విజయ, ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి పంపిణీ చేశారు. హెచ్ఎం కర్నె రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

### నేడు ధర్నా

రామగిరి: కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆర్జీ–3 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు ఐఎఫ్ టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఇంటింటికీ జెండా పంపిణీలో విఫలం

సుల్తానాబాద్ : కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ చేయడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ సెక్రెటరీ ద్వారా ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్నట్లు గొప్పగా ప్రచారం చేసిన ప్రభుత్వాలు ఆచరణలో విఫలమయ్యాయన్నారు. ఒక గ్రామంలో 300 పైగా ఇళ్లు ఉంటే వంద పంపిణీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారన్నారు.

### ప్రశంసాపత్రం అందజేత

జూలపల్లి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంపత్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చేతుల మీదుగా మంగళవారం ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. పేద రోగులకు నాణ్యమైన వైద్యసేవలందించినందుకు గుర్తింపుగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రసంసాపత్రం అందజేశారు.

### ప్రత్యేక పూజలు

రామగుండం: రామగుండంలో స్వయంభూగా వెలిసిన శ్రీ కాశీవిశ్వేరాలయంలో మాస శివరాత్రి పురస్కరించుకొని మంగళవారం లింగాష్టక విశేష పూజలు నిర్వహించారు. పలు జిల్లాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గర్భగుడితో అన్నపూజలు చేశారు. ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల రెపరెపలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, వివిధ పార్టీ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంఘాల కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జాతీయ నాయకుల వేషధారణలతో విద్యార్థులు అలరించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వాడవాడలా జాతీయ గీతం జనగణమన మార్మోగగా... ప్రతి ఒక్కరిలో దేశభక్తి ఉప్పొంగింది. వివిధ పార్టీలు, యూనియన్లు, బహుజన, స్వచ్ఛంద సంఘాల నాయకులు కూడళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పలు పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


గోదావరిఖని టౌన్: జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి శ్రీనివాస రావు


పాలకుర్తి : జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు


ఫెర్టిలైజర్ సిటీ : ఆర్ఎఫ్‌సీఎల్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేస్తున్న అధ్యక్షుడు నరేశ్


ధర్మారం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు


సుల్తానాబాద్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న చైర్ పర్సన్, తదితరులు


సుల్తానాబాద్ : మున్సిపల్ కోర్టు ఆవరణలో..


సుల్తానాబాద్ రూరల్ : పోలీస్‌స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న సీఐ జగదీశ్, సిబ్బంది


గోదావరిఖనిటౌన్ : పీజీ కళాశాలలో..


ధర్మారం: నందిమేడారం కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరించిన జడ్జి రాణి, తదితరులు


రామగుండం: జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దార్


కాల్వశ్రీరాంపూర్ : మండల పరిషత్ కార్యాలయంపై జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సంపత్ యాదవ్, తదితరులు


గోదావరిఖనిటౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు


కమాన్‌పూర్: బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ


జూలపల్లి: జెండావిష్కరణ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎండీ బషీరొద్దీన్


ఓదెల: పొత్కపల్లిలో జెండా వందనం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి


ముత్తారంలో..


ఫెర్టిలైజర్‌సిటీ: జెండా వందనం చేస్తున్న ఆర్ఎఫ్‌సీఎల్ సీఈవో అలోక్ సింగాల్


ఎలిగేడు : జెండా ఎగురవేస్తున్న విండో చైర్మన్ వేణుగోపాల్‌రావు


ధర్మారం : జెండావందం చేస్తున్న తహసీల్దార్, నాయకులు

## ఎన్‌హెచ్‌ఎం సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి



జ్యోతినగర్: ఎన్‌హెచ్‌ఎం సిబ్బందిని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎన్‌హెచ్‌ఎం జిల్లా అధ్యక్షుడు లావుడియా సురేశ్ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సమీపంలోని సాయి సేవాసమితి సామాజిక భవనంలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో విభాగాలను రెగ్యులరైజ్ చేసిన సీఎం ఎన్‌హెచ్‌ఎం సిబ్బందిని విస్మరించడం సరికాదన్నారు. కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులకు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకపోవడంతో ఈనెల 17 నుంచి సమ్మెలోకి వెళ్లనున్నట్లు ప్రకటించారు.

**కమిటీ నియామకం..**

ఎన్‌హెచ్‌ఎం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లావుడియా సురేశ్ నాయక్, ఉపాధ్యక్షులుగా పారిజాతం, విశ్రాంతి, నరేశ్, ప్రధాన కార్యదర్శులుగా రాజు, విజయస్వర్ణ, జాయింట్ సెక్రటరీలుగా తిరుమల, మల్లమ్మ, కోశాధికారిగా అంజయ్యలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకుంటాం


డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్న ఉష

పెద్దపల్లి రూరల్: ఆటోడ్రైవర్ల కుటుంబాలను ఆదుకుంటామని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉష అన్నారు. మంగళవారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన అనంతరం ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లైసెన్స్‌లు లేని ఆటో డ్రైవర్లకు ఆర్టీఏ అధికారులను సంప్రదించి లైసెన్స్‌లు అందించినట్లు పేర్కొన్నారు. నాయకులు రాజు, సవిత, స్వప్న, వెంకటేశ్, కాంపెల్లి బాబు, దుర్గయ్య, గోపాల్, అనిల్, రియాజ్, అజీమ్, సతీశ్, కొమురయ్య, ప్రశాంత్, తదితరులున్నారు.

## అర్హులకు దళితబంధు ఇవ్వాలి

ఓదెల : ఓదెల తహసీల్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష మంగళవారం రెండోరోజుకూ చేరుకుంది. అర్హులైన వారికి దళితబంధు వర్తింపజేయాలని సీపీఐ మండల కార్యదర్శి కొడెం స్వామి ఆమరణ పేర్కొన్నారు. నాయకులు సూత్రాల స్వామి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు


సంఘీభావం తెలుపుతున్న రాములు యాదవ్

**ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి**

ఓదెల: దళితబంధు పథకం మంజూరుపై బీఆర్ఎస్ ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం ఓదెలలో సీపీఐ ఆమరణ నిరాహారదీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించి దళితబంధు అందించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. మహేందర్, శ్రీదర్, రమేశ్, శ్రీనివాస్, పాల్గొన్నారు..

## కల్వచర్లలో నేడు కేంద్ర బృందం పర్యటన


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కేంద్ర బృందం బుధవారం పర్యటించనుంది. గ్రామంలో మంగళవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పర్యటించారు. పల్లెప్రగతిలో చేపట్టిన వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, నర్సరీ, కంపోస్ట్ యార్డును పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంట పద్మ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీఓ రమేశ్, ఎంపీవో భాస్కర్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'సిమ్స్'లో జాతీయ జెండా ఆవిష్కరణ

కోల్‌సిటీ: రామగుండంలోని సిమ్స్ (సింగరేణి మెడికల్ సైన్సెస్)లో మంగళవారం జాతీయ పతాకాన్ని కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్ ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌తోపాటు ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో జాతీయ పతాకాన్ని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ దయాల్‌సింగ్ ఆవిష్కరించారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


జెండా వందనం చేస్తున్న సిబ్బంది

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

సుల్తానాబాద్ : మున్సిపల్ పరిధిలోని పూసాలలో పురాతన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.11 వేల 111 విరాళాన్ని సిరిపురం రమేశ్–రాధిక దంపతులు అందజేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా తమ వంతు సాయం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో భక్తుడు పురం రమణ, తదితరులు పాల్గొన్నారు

## ఐఎన్‌టీయూసీలో చేరిన కార్మికులు

గోదావరిఖని: ఆర్జీ–3 సోలార్‌ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు మంగళవారం ఐఎన్‌టీయూసీ యూనియన్‌లో చేరారు. వీరికి యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌రెడ్డి, ఉడుత శంకర్, సదానందం, ధర్మపురి, లక్ష్మీపతి గౌడ్, సమ్మయ్య, పార్టీలో చేరినవారిలో మట్ట రాజకుమార్, చంద్రశేఖర్, బుర్ర శ్రీనివాస్, పెద్దపల్లి శ్యాంకుమార్, కెక్కర్ల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## ఒకే కార్యాలయం ఎదుట మూడు జెండాలు

జూలపల్లి: మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు ఒకేసారి మూడు కార్యాలయాల జెండాలు అవిష్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక సింగిల్‌విండో కార్యాలయ భవనంలో వ్యవసాయశాఖ, గ్రంథాలయం ఉండడంతో మూడు కార్యాలయాల జెండాలను ఒకేసారి ఎగురవేశారు.


జెండాలను ఆవిష్కరిస్తున్న నాయకులు